# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 23.07.2025 | 24 క్యారెట్లు 10,129.00 | కిలో వెండి 1,28,000 | 27 °C | సంపుటి:3 | సంచిక:205

www.vishalabharati.com





## హైదరాబాద్ లో డ్రైవర్ లేని ట్యాక్సీలు

- ప్రపంచంలోని మహా నగరాల్లో హైదరాబాద్ 41వ స్థానంలో ఉంది
- ట్రాఫిక్, వాహనాల రద్దీ కారణంగా నగర వాసులు ఇబ్బందులు
- మెట్రో రైలు సదుపాయం ఉన్నా రద్దీ మాత్రం పెరిగిపోతోంది
- మెట్రోపాలిటన్ ప్రాంత జనాభా కోటీ 13 లక్షల 30 వేలు
- 2024 తో పోలిస్తే 2.43 శాతం పెరుగుదల కనిపిస్తుంది
- పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ విధానాన్ని ప్రవేశపెట్టనుంది
- ప్రతి రోజూ 2 లక్షల మంది గమ్య స్థానాలకు చేరుకోవచ్చు

2 లో




## విద్యార్థి సంఘాల బంద్

- విద్యార్థి సంఘాలు స్కూల్ బంద్‌కు పిలుపు
- ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు సెలువు
- అధికారికంగా అయితే స్కూళ్లకు ఎలాంటి సెలవు లేదు
- పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్
- ఫీజులపై చట్టపరమైన నియంత్రణ కోసం ఒక స్పష్టమైన చట్టం
- విద్యా రంగానికి ప్రత్యేక మంత్రిని నియమించాలి
- పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణలో బుధవారం స్కూల్స్ ఉంటాయా లేదా అన్న దానిపై అనేక సందేహాలు వస్తున్నాయి. విద్యార్థి సంఘాలు స్కూల్ బంద్‌కు పిలుపునివ్వడంతో ..చాలా ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు సెలువు ఇచ్చాయి. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు మెసెజ్ చేశాయి. కొన్ని స్కూళ్లు మాత్రం క్లాసులు నిర్వహించే ఆలోచనలో ఉన్నాయి. అలాంటి స్కూళ్లు తమ విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి మెసెజులు పంపలేదు. అయితే విద్యార్థి సంఘాలు దాడి చేస్తాయన్న అనుమానం ఉంటే.. సెలవు ప్రకటించే అవకాశం ఉంది. అధికారికంగా అయితే స్కూళ్లకు ఎలాంటి సెలవు లేదు.

మిగతా 2 లో




## స్థానిక సమరం..

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు మొదలవుతున్నాయి. రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తు రాజకీయాలను నిర్ణయిస్తాయని భావిస్తున్న క్రమంలో ప్రధాన పార్టీలన్నీ ప్రత్యేకమైన దృష్టి సారించాయి.

2 లో

## కాంగ్రెస్ కొత్త వ్యూహం!

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు

| | | | | |
|---|---|---|---|---|
| రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు | క్షేత్రస్థాయిలో అన్ని పార్టీలు సభలు, సమావేశాలు | ఈ ఎన్నికలే భవిష్యత్తు రాజకీయాలను నిర్ణయిస్తాయి | బిఆర్ఎస్, బిజెపి తమ బలాన్ని చూపాలని భావిస్తున్నాయి | సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని కాంగ్రెస్ |

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయం



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణలో 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం సూపర్ సక్సెస్ అయినట్లు ఆర్టీసీ వెల్లడించింది. ఈ పథకం ద్వారా 200 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారు. ఈ ప్రయాణాల విలువ రూ. 6,700 కోట్లుగా ఆర్టీసీ అంచనా వేసింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని జూలై 23న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలు, బస్ స్టేషన్లలో సంబరాలు జరపనున్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరగడంతో కొత్త బస్సులు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

## ఊరూర ఆర్టీసీ సంబరాలు

- మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం సూపర్ సక్సెస్
- 200 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం
- ఈ ప్రయాణాల విలువ రూ. 6,700 కోట్లుగా ఆర్టీసీ అంచనా
- జూలై 23న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలు, బస్ స్టేషన్లలో సంబరాలు
- కొత్త బస్సులు కొనుగోలుకు ప్రభుత్వం సన్నాహాలు
- ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్న మంత్రి పొన్నం ప్రభాకర్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
తెలంగాణలో కులగణన సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సెక్రటేరియట్ మీడియా పాయింట్ లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతతో సోషియో ఎకనామిక్, పొలిటికల్, క్యాస్ట్ సర్వే చేసిందన్నారు. సర్వే మొదలు పెట్టినప్పుడు అనేక సందేహాలు, అవసరం లేదని కొన్ని రాజకీయ పార్టీలు అన్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే చారిత్రాత్మక సర్వేగా దేశంలో నిలబడుతుంది.. పోస్ట్ క్యాస్ట్, ప్రీ క్యాస్ట్ సర్వే రిపోర్ట్ అసెంబ్లీలో పెట్టాం.. రాహుల్ గాంధీ ఆలోచనను భారత ప్రభుత్వం తప్పనిసరిగా ఒప్పుకునే పరిస్థితి వచ్చిందన్నారు.

### బీసీలకు మద్దతుగా నిలవాలి:

## డిప్యూటీ సీఎం

- కులగణన సర్వేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రెస్ మీట్
- బాధ్యతతో సోషియో ఎకనామిక్, పొలిటికల్, క్యాస్ట్ సర్వే
- ప్రభుత్వ సర్వే దేశ చరిత్రలో నిలబడుతుంది
- పోస్ట్ క్యాస్ట్, ప్రీ క్యాస్ట్ సర్వే రిపోర్ట్ అసెంబ్లీలో పెట్టాం
- తెలంగాణ సర్వే ఆధారంగా త్వరలో దేశంలో కులగణన
- బీసీ రిజర్వేషన్ బిల్ పాస్ చేయించేలా ఒత్తిడి తెస్తాం
- ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వడం న్యాయమైంది

2 లో

## దారుణం..

## మరో భర్త బలి!

- మానవ సంబంధాలు మంటగలిసి పోతున్నాయి
- ఎవరు తప్పుచేసినా సరిదిద్ది సర్దుకుపోయే రోజులు పోయాయి
- ప్రస్తుతం భార్యకు భర్త శత్రువుగా మారుతున్నాయి
- భర్తను మూడో కంటికి తెలియకుండా భార్యే హతమారుస్తుంది
- వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో దారుణం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
నేటి సమాజంలో మానవ సంబంధాలు మంటగలిసి పోతున్నాయి. కుటుంబంలో ఎవరు తప్పుచేసినా దానిని సరిదిద్ది సర్దుకుపోయే రోజులు పోయాయనే చెప్పాలి. ప్రస్తుత రోజుల్లో భార్యకు భర్త శత్రువుగా మారుతున్నాయి. భర్తను మూడో కంటికి తెలియకుండా భార్యే హతమారుస్తుంది. కన్న బిడ్డలను, తల్లిదండ్రులను



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
బుధవారం
23.07.2025
హైదరాబాద్
epaper.vishalabharati.com
www.vishalabharati.com



## అమ్మవారికి బోనాలు సమర్పణ



**సికింద్రాబాద్, విశాలభారతి:** అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఉప్పర బస్తిలోని ఆరుట్ల మైసమ్మ దేవాలయంలో రవి ప్రసాద్ గౌడ్ దంపతులు బోనాలు సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్, అజయ్ నాయుడు, లక్ష్మణ్, సత్యనారాయణ, మధు, జక్కన్న బోయిన సంపత్, సతీష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరం.. కాంగ్రెస్ కొత్త వ్యూహం!







**స్థానిక సంస్థల ఎన్నికలకు వ్యూహాలు...**

తెలంగాణలో ప్రస్తుతం అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్, బిజెపి తమ బలాన్ని నిరూపించుకోవడానికి ఈ ఎన్నికలను వేదికగా చేసుకున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రజాప్రతినిధులను ఎన్నుకోవలసి ఉంటుంది. ఈ ఎన్నికలలో విజయం సాధించడం ద్వారా పార్టీలకు క్షేత్రస్థాయిలో తమ సంస్థాగత బలాన్ని పెంచుకోవాలని భావిస్తున్నాయి.

**కాంగ్రెస్ వ్యూహమిదే...**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఎవరికి వారు వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల హవాను ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కొనసాగించాలని భావిస్తోంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి నియోజకవర్గాల వారీగా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూ కార్యాచరణ రూపొందిస్తోంది.

**సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని కాంగ్రెస్..**

అంతేకాకుండా ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రజా మద్దతును పొందాలని ప్రయత్నం చేస్తుంది. మరోవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయం, తమకు ఈ ఎన్నికలలో కలిసి వస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఇక 2023 అసెంబ్లీ, 2024 లోక్సభ ఎన్నికల ఓటమి తర్వాత బీఆర్ఎస్ అస్తిత్వ పోరాటంలో పడింది.

**అస్తిత్వ పోరాటంలో బీఆర్ఎస్...**

ఈ స్థానిక సంస్థల ఎన్నికలు బిఆర్ఎస్ రాజకీయ భవిష్యత్తును తేల్చనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. 2016, 2021 స్థానిక సంస్థల ఎన్నికలలో ఆధిపత్యం చెలాయించిన బీఆర్ఎస్, ఈ దఫా ఎన్నికలలో కూడా తన సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. ఈ మేరకు నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయిలో సభలు సమావేశాలు నిర్వహిస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఆ ప్లాన్ తో ఎన్నికలకు వెళ్లాలని బీఆర్ఎస్, బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చి స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలను రచిస్తున్నారు. ఇక బిజెపి లోక్సభ ఎన్నికలలో తన సత్తా చాటి తెలంగాణ రాష్ట్రంలో తన పట్టును చూపించిన వేళ, గ్రామీణ స్థాయిలో కూడా సంస్థాగతంగా బలం పెంచుకోవడానికి స్థానిక సంస్థల ఎన్నికలు గొప్ప అవకాశంగా భావిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ ఇమేజ్ తో పాటు, గ్రామీణ ప్రాంతాలలో సంస్థాగతంగా బలం పుంజుకోవడానికి సమావేశాలు, కార్యశాలలు నిర్వహిస్తూ ఎన్నికలకు సిద్ధమవుతోంది.

# తెలంగాణలో విద్యార్థి సంఘాల బంద్



(మొదటి పేజీ తరువాయి)

బంద్ పిలుపును ప్రధానంగా వామపక్ష విద్యార్థి సంఘాలు, ముఖ్యంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్, స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా , ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ పిలుపునిచ్చాయి. విద్యా రంగంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల్లో వసూలు చేసే అధిక ఫీజులపై చట్టపరమైన నియంత్రణ కోసం ఒక స్పష్టమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. విద్యా రంగానికి ప్రత్యేకమైన మంత్రిని నియమించాలని కోరుతున్నారు, ఇది విద్యా వ్యవస్థ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి సహాయపడుతుందని అంటున్నారు. రూ. 8,000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు , కళాశాలల్లో తగిన మౌలిక సదుపాయాలు అంటే భవనాలు, తరగతి గదులు, లైబ్రరీలు, ల్యాబ్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

టీచర్లు, మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు వంటి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని.. జూనియర్ కళాశాలలకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

స్టూడెంట్ బస్ పాస్ సబ్సిడీలను పునరుద్ధరించాలలని.. తెలంగాణ ప్రభుత్వం ఎన్ఈపీ 2020ని తిరస్కరించాలని డిమాండ్, ఇది విద్యార్థుల హక్కులను దెబ్బతీస్తుందని వారు భావిస్తున్నారు.

జూలై 23, 2025న తెలంగాణలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు బంద్ కారణంగా మూతపడే అవకాశం ఉంది. అయితే, ఇది అధికారిక సెలవు కాదు, కానీ భద్రతా కారణాల దృష్ట్యా చాలా విద్యా సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి.

## బీసీలకు మద్దతుగా నిలవాలి: డిప్యూటీ సీఎం

- పోస్ట్ క్యాస్ట్, ప్రీ క్యాస్ట్ సర్వే రిపోర్ట్ అసెంబ్లీలో పెట్టాం
- తెలంగాణ సర్వే ఆధారంగా త్వరలో దేశంలో కులగణన
- బీసీ రిజర్వేషన్ బిల్ పాస్ చేయించేలా ఒత్తిడి తెస్తాం
- ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వడం న్యాయమైంది



(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వ సర్వే ఆధారంగా త్వరలో దేశంలో కులగణన జరుగబోతోంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేను కలిసి తెలంగాణ సర్వే వారికి ఇచ్చి త్వరితగతిన పార్లమెంటులో మద్దతు కూడగట్టి బీసీ రిజర్వేషన్ బిల్ పాస్ చేయించేలా ఒత్తిడి తెస్తాం.. వంద మంది లోక్ సభ సభ్యులు, ఇతర పార్టీల సభ్యులను కలిసి బిల్ పాస్ కావడానికి వారి సహకారం తీసుకుంటాం.. ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వడం న్యాయమైంది.. సహేతుకమైనదని వారి మద్దతు కూడగడుతాం.. మంచి సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.. ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు కులగణన చేస్తామని హామీ ఇచ్చారు.. దాని ప్రకారమే తెలంగాణలో అధికారంలోకి రాగానే కులగణన చేశాము..

తెలంగాణ మోడల్ ను దేశం ఫాలో అవుతుంది. ఏ రాష్ట్రం అయిన కులగణన చేయాలంటే తెలంగాణను రిఫరెన్స్ గా తీసుకుంటారు.. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఓ డెలిగేషన్ ముఖ్య నాయకులను కలసి మద్దతు అడుగుతాం.. 42శాతం బిసి రిజర్వేషన్లకు రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ సభ్యులు మద్దతు ఇచ్చారు.. పార్లమెంటులో కూడా ఆ పార్టీలకు చెందిన మిగతా సభ్యులు కూడా మద్దతు ఇస్తారనే నమ్మకం మాకు ఉంది.. 82 కోట్ల పేపర్లలో సర్వే వివరాలు నిక్షిప్తం అయి ఉన్నాయి. మళ్లీ కులగణనలోని కులాల వివరాలు అసెంబ్లీలో పెడతాం.. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆర్డినెన్స్ ముసాయిదా గవర్నర్ కు పంపాము.. మాకు నమ్మకం ఉంది..

బీజేపీ రామచంద్రరావుకు దళితులు, బలహీన వర్గాలు అంటే చిన్న చూపు ఉంది.. గతంలో కొన్ని సార్లు అలాంటి ప్రయత్నాలకు ఆయన అడ్డు తగిలారు.. రాంచంద్రరావు లీగల్ నోటీసులకు భయపడే వాడు కాదు భట్టి విక్రమార్క.. సమయం వచ్చినప్పుడు లీగల్ నోటీసులకు సమాధానం చెబుతా.. బిసిలను మభ్య పెట్టె ఆలోచన మాకు లేదు.. బీఆర్ఎస్ కు ఆ అలవాటు ఉంది కాబట్టి అలాంటి మాటలు మాట్లాడుతారని విమర్శించారు.

# ఊరూర ఆర్టీసీ సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

సంఖ్య పెరగడంతో కొత్త బస్సులు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నారు. సిటీ ఆర్డీనర్, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఫ్రీ బస్ సౌకర్యం కల్పిస్తుండగా.. ఈ పథకంతో టీజీఎస్ఆర్టీసీ అద్భుతమైన మైలురాయిని అధిగమించింది. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 200 కోట్లకు పైగా మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. ఈ ఉచిత ప్రయాణాల విలువ అక్షరాలా రూ. 6,700 కోట్లుగా నమోదైందని ఆర్టీసీ ప్రకటించింది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తూ 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేసింది. ఆర్టీసీ బస్సు ఎక్కి కేవలం ఆధార్ కార్డు చూపించి జీరో టికెట్ తీసుకుంటే సరిపోతుంది. దాదాపు 18 నెలలుగా ఈ పథకం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకానికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి విడుదల చేస్తూ.. పథకం విజయానికి తోడ్పడుతోంది.


'మహాలక్ష్మి' పథకం 200 కోట్ల ప్రయాణాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోల్లో, 341 బస్ స్టేషన్లలో జూలై 23 సంబరాలు జరుపనున్నారు. ఈ మేరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు, ఆర్టీసీకి కొత్త బస్సుల అవసరం కూడా పెరిగింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా,




ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

త్వరలో ప్రభుత్వం కొత్త బస్సుల కొనుగోలుకు కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే పలు జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ నగరానికి ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోనూ ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నట్లు చెప్పారు.

ఈ పథకం మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# హైదరాబాద్‌లో డ్రైవర్ లేని ట్యాక్సీలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఓ మెట్రోపాలిటన్ సిటీ. ప్రపంచంలోని మహా నగరాల్లో ప్రస్తుతం 41వ స్థానంలో ఉంది. అయితే నగరంలో నిత్యం ట్రాఫిక్, వాహనాల రద్దీ కారణంగా నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ లో మెట్రో రైలు సదుపాయం ఉన్నా రద్దీ మాత్రం రోజురోజుకూ పెరిగిపోతోంది. 2025లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత జనాభా కోటీ 13 లక్షల 30 వేలుగా ఉంది. గతేడాదితో అంటే 2024 తో పోలిస్తే 2.43 శాతం పెరుగుదల కనిపించింది. అంటే ఏటా దాదాపు 3 శాతం జనాభా పెరిగిపోతోంది. ఈ మేరకు నగరవాసుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం పలు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ లు నిర్మిస్తోంది. మరోవైపు రాజధానిలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు మరో కీలక నిర్ణయం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సంస్థలు పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. డ్రైవర్ లేకుండానే.. కేవలం బ్యాటరీతో నడిచే ఈ ర్యాపిడ్ 'పాడ్స్' ఆధారంగా ప్రతి రోజూ 2 లక్షల మంది ప్రజలు తమ గమ్య స్థానాలకు చేరుకోవచ్చు.

ఈ ర్యాపిడ్ పాడ్స్ వల్ల భాగ్య నగరంలో ట్రాఫిక్ కు చెక్ పెట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఎలాంటి ప్రత్యేక భూసేకరణ అవసరం లేకుండానే ప్రస్తుతం ఉన్న రోడ్ల పక్కనే వీటిని ఏర్పాటు చేయవచ్చని అభిప్రాయానికి వచ్చారు. ఐటీ కంపెనీలు, రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాలైన రాయదుర్గ్ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కాచిగూడ – ఎయిర్‌పోర్టు వంటి మార్గాల్లో వీటిని ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

ఓ వైపు ట్రాఫిక్ రద్దీ, మరోవైపు వర్షాలతో భాగ్య నగర ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఆఫీసులు, స్కూల్స్ , కాలేజీలు, ఇతర పనులకు వెళ్లే ప్రజలు గంటలకొద్దీ ట్రాఫిక్ లోనే గడపాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సంయుక్తంగా ఓ ఆలోచన చేస్తున్నాయి.

దేశవ్యాప్తంగా ఇప్పటికే పలు నగరాల్లో విజయవంతంగా అమలు అవుతున్న పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ విధానాన్ని హైదరాబాద్ లో ప్రవేశ పెట్టాలని భావిస్తున్నారు. ఈ పీఆర్టి వ్యవస్థలో చిన్న 'పాడ్స్'బాక్సుల మాదిరి ఉంటాయి. ఈ పాడ్స్ లో ప్రతి ట్రిప్ కు 4–6 మంది ప్రయాణికులు తమ లగేజీతో పాటు ప్రయాణించవచ్చు. డ్రైవర్ రహితంగా, పూర్తిగా ఆటోమేటిక్ విధానంలో పనిచేస్తాయి. రోజుకు 2 లక్షల మంది వరకు ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చగలవు.

హైదరాబాద్ సిటీ ప్రస్తుతం ప్రపంచంలోని మహా నగరాల్లో 41వ స్థానంలో ఉంది. మెట్రో పాలిటన్ సిటీగా అభివృద్ధి చెందింది. భాగ్యనగరంలో జనాభా నిత్యం పెరిగిపోతోంది. 2025 లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత జనాభా కోటీ 13 లక్షల 30 వేలుగా ఉంది. గతేడాదితో పోలిస్తే 2.43 శాతం పెరుగుదల కనిపించింది. అంటే ఏటా దాదాపు 3 శాతం జనాభా పెరిగిపోతోంది. ఈ క్రమంలోనే నగరంలో ట్రాఫిక్ ను తగ్గించేందుకు అధికారులు అత్యాధునిక సంస్కరణలను తీసుకురానున్నారు.

# దారుణం.. మరో భర్త బలి!

- మానవ సంబంధాలు మంటగలిసి పోతున్నాయి
- ఎవరు తప్పుచేసినా సరిదిద్ది సర్దుకుపోయే రోజులు పోయాయి
- ప్రస్తుతం భార్యకు భర్త శత్రువుగా మారుతున్నాయి
- భర్తను మూడో కంటికి తెలియకుండా భార్యే హతమారుస్తుంది
- వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో దారుణం

ఏ బంధమైనా క్షణాల్లో తెంచుకునేందుకు కూడా సిద్ధపడుతున్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ఇలాంటి ఉదంతాలు కోకొల్లలుగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా అలాంటి ఘటనో మరొకటి చోటు చేసుకుంది. ఓ భార్య తండ్రితో కలిసి కట్టుకున్న భర్తను హత్య చేసింది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలం మల్కాపూర్‌లో చోటుచేసుకుంది. తాండూరు గ్రామీణ సీఐ నగేశ్, ఎస్సై వినోద్‌రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం..

గ్రామానికి చెందిన రెడ్డిపల్లి వెంకటేశ్ (32) నాపరాయి గనుల్లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. అతడికి పదేళ్ల కిందట కొత్లాపూర్‌కు చెందిన జయశ్రీతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం. మూడేళ్ల క్రితం జయశ్రీ భర్తతో గొడవపడి ఇద్దరు పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. నెలన్నర క్రితమే వెంకటేశ్ గ్రామపెద్దల సమక్షంలో చర్చించి భార్యాపిల్లలను ఇంటికి తెచ్చుకున్నాడు. తర్వాత కూడా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని స్థానికులు చెబుతున్నారు.

ఈ నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి దాటాక భార్య.. వెంకటేశ్ చేతులు పట్టుకోగా, ఆమె తండ్రి పందరి అతడిని గొంతు నులిమి హతమార్చాడు. విషయం బయటకు పొక్కకుండా సోమవారం ఉదయం హతుడిని ఆసుపత్రికి తరలించేందుకు ఆటో తీసుకొచ్చారు. మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు ఆటో డ్రైవర్ నిరాకరించాడు. ఇంతలో పక్కింట్లో ఉన్న మృతుడి తల్లి, సోదరులు అక్కడికి చేరుకోగా విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి తల్లి అంజిలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి జయశ్రీ, పందరిలను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండుకు తరలించారు. ఘటనా స్థలాన్ని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తొర్రూరు, విశాలభారతి:** తొర్రూరు మండలంలోని గుర్తులు గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ నరేష్ రక్తపోటు, షుగర్, సంబంధిత వ్యాధుల పరీక్షలు నిర్వహించి 170 మందికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెయిన్ కోఆర్డినేటర్ జై.శైలజ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు ఉపయోగపడుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లు కిరణ్, రాము, శ్రీకాంత్, యాకయ్య, జన వికాస కోఆర్డినేటర్ లు శైలజ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
23.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily




## నాయకులకు సన్మానం

**సికింద్రాబాద్, విశాలభారతి:**
అమ్మవారి బోనాల పండుగ ఘనంగా జరిగింది. అందుకు సహకరించి నాయకులను చిలకలగూడ శ్రీకట్టమైసమ్మ, పోచమ్మ దేవాలయ కమిటీ ఛైర్మెన్ గుంటి కృష్ణ మెట్టుగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆదర్శ్ ముదిరాజ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ దేవేందర్, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.



## పదేళ్ల బాలికపై అత్యాచారం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
యువకుడు మద్యం మత్తులో పదేళ్ల బాలికపై అత్యాచారం చేసిన సంఘటన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది. ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్ రాష్ట్రానికి చెందిన సంజయ్ అలియాస్ ఇర్ఫాన్ హుస్సేన్ కొన్నేళ్ల క్రితం బతుకుదెరువు కోసం శంషాబాద్ కు వలస వచ్చాడు. మంగళవారం తెల్లవారుజామున అతడు మద్యం మత్తులో శంషాబాద్ పట్టణంలోని ఇందిరా హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ కింద పదేళ్ల బాలికపై అత్యాచారానికి వడిగట్టాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అరెస్టు చేశారు. ఈమేరకు కేసు దర్యాప్తులో ఉంది.



### ఈనెల 29న జామ మసీదు

## నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూరు, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మసీదులో నూతన కమిటీని ఎన్నుకునేందుకు మంగళవారం స్థానిక జమా మసీదులో ముస్లిం సోదరులు 40మంది సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సంయుక్తంగా మాట్లాడుతూ జమా ఈనెల 29న మరోసారి సమావేశాన్ని నిర్వహించుకుని అదే రోజు మసీదు కమిటీ నూతన అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి తీర్మానం చేసుకున్నట్లు తెలిపారు. నూతన కమిటీ నూతన కమిటీ ఎన్నికకు ప్రస్తుతం ఉన్న మజీదు అధ్యక్షుడు కూడా సహకరించడం అభినందనీయం అని పేర్కొంటూ ముస్లిం సోదరులు 29న జరిగే సమావేశానికి అధిక సంఖ్యలో హాజరై అధ్యక్షుడి ఎన్నికలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న మసీదు కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ
ఈనెల 29న నిర్వహించే సమావేశానికి నా పూర్తి మద్దతు ఉంటుందని అధ్యక్షుడిగాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీమ్, మాజీ ప్రెసిడెంట్ షేక్ యాకుబ్ పాషా,మాజీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అమీర్, ముస్లిం పెద్దలు అబ్దుల్ రహమాన్,సాబీర్,గఫార్, సాలార్,సలీం,ఎజాజ్,ఇస్లాం యాకూబ్,గుంశావళి, యాకూబ్ పాషా, గని,అలీమ్, సైదులు, హుస్సేన్, జఫీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





### మటన్ తిని ఒకరి మృతి..

## ఏడుగురికి సీరియస్

**ఎల్బీనగర్, విశాలభారతి:**
వనస్థలిపురంలో తీవ్ర విషాదం నెలకొంది. ఫ్రిజ్లో నిల్వ చేసిన మటన్ తిని ఒకే కుటుంబానికి చెందిన 8మంది అస్వస్థతకు గురయ్యారు.వారిలో ఆర్టీసీ కండక్టర్ శ్రీనివాస్ చికిత్స పొందుతూ మరణించారు. స్థానిక %=ుజ% కాలనీకి చెందిన కుటుంబం ఆదివారం బోనాల సందర్భంగా మటన్ వండుకుని తిన్నారు. మిగిలిన దాన్ని ఫ్రిజ్లో పెట్టారు. దాన్ని మరుసటి రోజు తినడంతో ఫుడ్ పాయిజన్ అయింది. మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో టిబి ముక్తాభారత్

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని సింగరాజుపల్లి, నీర్మల, రామరాజుపల్లి, గ్రామాలలో టీబీ ముక్తా భారత్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 60 సంవత్సరాల పైబడి ఉన్న వృద్ధులకు టీబీ, షుగర్, పరీక్షలు 100 మంది కి ఓపీలు నిర్వహించి, అనుమానిత టీబీ కేసులను, మరియు పాత టీబీ కేసులను పరీక్షించి రక్త పరీక్షలు, మరియు పదిమంది పేషెంట్లకు ఎక్స్రే తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ రవితేజ, ఖలీల్, ఎమ్ఎల్ఎచ్ పి జెస్సిక, ఏఎన్ఎం సృజన, టిబి సూపర్వైజర్ శ్రావణ్




కుమార్, బిక్షపతి, కోమల, కవిత, ఆశాలు దాసగాని పద్మ, యాదలక్ష్మి, శారద, గ్రామాలలోని వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కాలనీ పేస్ 2 నూతన కార్యవర్గం ఎన్నిక



**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ పేస్టు అధ్యక్ష ఎన్నికలలో విజయం సాధించి, పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జన్న రాజు ,దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు చిన్నం గణేష్, ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మేడ్చల్ జిల్లా బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో

- కాలనీ అధ్యక్షులుగా చిన్నం గణేష్
- ప్రధాన కార్యదర్శిగా బైరు మధు

కోశాధికారిగా పారుపల్లి సోమనరసింహ

సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తానని, కాలనీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి కాలనీ అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని అన్నారు. అనంతరం కాలనీ అధ్యక్షులు చిన్న గణేష్ మాట్లాడుతూ దేవేందర్ నగర్ కాలనీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్యలు ఉన్న తీరుస్తానని అన్నారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు బైరుగౌండ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బైరు మధు, కోశాధికారి పారుపల్లి సోమనసింహ, ముఖ్య సలహాదారులు సత్తయ్య, యాదగిరి, అంజయ్య, బాలేశం, ఉపాధ్యక్షులు బడక సోములు, జోగు ఆంజనేయులు, భీమగోని రవి గౌడ్, మన్నె గోవర్ధన్, ఉప కోశాధికారులు కత్ర బీరప్ప, మల్యాల రాజశేఖర్, ఎస్కే అబ్దుల్లా , కప్పె బిక్షపతి ,గౌడుగు కరుణాకర్, ఏనుగు భాస్కర్ , చిన్నం రాములు,గిరి ,బొంగు మల్లేష్ ,తాటిపల్లి నాగరాజు, తాటిపల్లి సాయికుమార్, తుప్పలు శ్రీశైలం, శ్రీశైలం, మల్లయ్య, మేనయ్య ,సోమయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## చౌటుప్పల్ కి త్రాగు సాగునీరు అందించాలి




### నెలికంటి సత్యం ఎమ్మెల్సీ

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలానికి త్రాగు సాగునీరు అందించే ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసి మండల ప్రజలకు త్రాగు సాగు నీరు అందించాలని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు.మంగళవారం చౌటుప్పల్ స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మిషన్ భగీరథ పథకంలో భాగంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో పైలాన్ ఏర్పాటుచేసిన మండలంలోని పైప్ లైన్ వేయలేదన్నారు. 2011 సంవత్సరం జనాభా దృష్టిలో పెట్టుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీ 30,000 జనాభాను దృష్టిలో పెట్టుకొని అప్పుడు నేటి కేటాయింపు చేశారని ఇప్పుడు చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఒక లక్ష జనాభా ఉందని ఈ జనాభా ప్రకారం నీటిని సరఫరా చేయాలని కోరారు.అదేవిధంగా చౌటుప్పల్ మండలంలో పిలాయిపల్లి,కాలువ ద్వారా కొన్ని గ్రామాలకు సాగునీరు అందుతున్న, లక్కారం, తంగడిపల్లి, మల్కాపురం, నాగారం,పీపల్ పహాడ్,కైతాపురం చెరువులకు నీరు మళ్లించే డిండి ప్రాజెక్టు వెంటనే పూర్తి చేసి ఈ చెరువులను కృష్ణా జలాలతో నింపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య,సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,పగిళ్ల మోహన్ రెడ్డి,ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, రోండీ నరసింహ, కొండూరు వెంకటేష్, నీలం బిక్షపతి, దాసరి అంజయ్య, కాకి పాండు, బోయ మంకులు, దాసరి కృష్ణ, దాసరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్

## వరం లాంటిది



**మేడిపల్లి, విశాలభారతి:**
పేద ప్రజలకు ఆపత్కాలంలో అండగా ఉంటూ సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఐదో డివిజన్ నిన్ కాలనీ చెందిన బత్తుల మల్లారెడ్డి కుటుంబానికి మంజూరైన 50,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును వజ్రష్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభాగ్యులకు ఆపన హస్తము అందిస్తుందని, మేడ్చల్ అసెంబ్లీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదో డివిజన్ చెందిన పబ్బు సత్యనారాయణ, రాములు పాల్గొన్నారు

### విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చిన

# వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు

- నేడు వామపక్ష విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల బందు




**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
నేడు తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థల బందుకు వామపక్ష విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో బందుకు పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ నేడు వామపక్ష విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు జూనియర్ కళాశాలలో బంద్ నిర్వహించడం ఉన్నట్లు వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా విద్యార్థి వామపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని ఖాళీగా ఉన్న టీచర్ ఎం ఈ ఓ డి ఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు,అదే విధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లను విడుదల చేయాలని అన్నారు, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా నిధులు కేటాయించాలి, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసు సౌకర్యాలను కల్పించాలని కోరారు,ఎం ఈ పి 2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు, నేడు విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని విద్యార్థులు, విద్యాసంస్థల యజమాన్యాలు సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఈ ఐ ఎఫ్ డి ఎస్ జబ్బార్ నాయక్, ఎస్ఎఫ్ఐ అరుణ్, పిడిఎస్ సురేష్, యూఏఐఎస్ఎఫ్ శివప్రసాద్, పిడిఎస్యు సతీష్, యువజన సంఘ నాయకులు షాకీర్ శివ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం
23.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## జోనల్ కమిషనర్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**నాచారం, విశాలభారతి:** జిహెచ్ఎంసి ఎల్ బి నగర్ ఈస్ట్ జోన్, జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్,వెంకటరమణ కాలనీ, బ్రహ్మపురి కాలనీ, బాబానగర్ కాలనీ, బాబానగర్ నాచారం కాలనీలల్లో సీసీ రోడ్లు, మల్లాపూర్ ఎనప్సీ రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణపు పనుల కొరకు తగిన చొరవ చూపాలని ఎమ్మెల్యే కోరారు బ్రిడ్జి కొరకు కావాల్సిన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ పాల్గొన్నారు.

# ఫామ్ ల్యాండ్‌లోకి రాచబాట

- ఫామ్ ల్యాండ్‌కు అటు ఇటుగా వ్యవసాయ పొలాలు
- రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వెంచర్‌కు ప్రవారి నిర్మాణం
- తొలగించాలని రైతుల వేడుకోలు
- అధికారుల తీరుపై ప్రజల విస్మయం



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** పేద మధ్యతరగతి వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్త మార్గాలను వెతుక్కుంటూ సొమ్ము చేసుకుంటున్న రియల్ కంపెనీలు చాలానే ఉన్నాయి. రియల్ మాఫియా చేస్తున్న అవినీతి అక్రమాలకు స్థానికంగా ఉన్న ప్రభుత్వ యంత్రాంగం కూడా వెన్నుదన్నుగా ఉంటూ ప్రజలను మోసం చేయడానికి అవసరమైన సహాయ సహకారాన్ని అందిస్తున్నట్లు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. అధికారులు రియల్ వ్యాపారులు కలిసిపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని అధికారులు మింగేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తతంగం అంతా కందుకూరు మండల కేంద్రంలో జరుగుతుంది.

కందుకూరు మండలంలో ఓ గ్రామ పంచాయతీలో ఇటీవలే ఫామ్ ల్యాండ్ నిర్మాణం జరిగింది. అసలు ఏదైనా వెంచర్ ఏర్పాటు చేయాలంటే డీటీసీపీ, రేరా అనుమతి, గ్రామ పంచాయతీకి 10 శాతం ల్యాండ్ మార్క్ చేయాలి. ఆ తర్వాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్డు విద్యుత్ తదితర అభివృద్ధి పనులు చేసి ప్లాట్లు విక్రయించాల్సి ఉంటుంది. ఇవన్నీ అనుమతులు తీసుకోవాలంటే ప్రభుత్వానికి నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇవేవీ లేకుండానే అమాయకులకు అంట కడుతున్నారు ఆ ఫామ్ ల్యాండ్ రియల్ వ్యాపారులు. వినియోగదారులు కొనే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

## 150ఏళ్లుగా ఘటాలు సమర్పించడం అదృష్టం



**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ లో వందల ఏళ్ల నాటి చరిత్ర గల దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారికి150గా ఏళ్లు శ్రీ పోచమ్మ తల్లికి మొదటి ఘటం సమర్పించడం చాలా అదృష్టంగా ఉందని ముద్దపురం సహదేవ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ముద్దపురం సహదేవ్ మాట్లాడుతూ బోనాల పండుగ ఉత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటామాదిరిగానే ఈసారి కూడా అమ్మవారికి ఘటం సమర్పించడం పూర్వజన్మ అదృష్టంగా భావిస్తున్నారన్నారు. మొదటి ఘటాలు మా మందాపురం కుటుంబం 150 ఏళ్ల నుండి తరతరాలుగా తాత ముత్తాతలు నుంచి వస్తున్న ఆచారాన్ని మా కుటుంబ ఆచరిస్తూ అమ్మవారికి ఘటాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని యావత్ రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కంచి మహేందర్, కే.రమేష్, కే.అనిల్,కే. రాజు పటేల్, కే.పాండు, వారాల స్వామి, శివ, అభినవ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దయాకర్ అధికారంలోనే కోటి 60 లక్షల మంజూరు

- - చూచిరాతలు రాసేది మీరేనని
- వాన కొండయ్య గుట్ట అభివృద్ధికి కోటి రూపాయల
- జీవోను చూస్తే తెలుస్తుంది
- పల్లా సుందర్ రాంరెడ్డి, తీగల దయాకర్



**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వాన కొండయ్య శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల జీవో తీసుకొచ్చానని తెలిపిన విషయానికి మీడియా సమావేశాన్ని నిర్వహించాన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వాన కొండయ్య దేవాలయానికి కోటి అరవై లక్షల రూపాయలు మంజూరు చేయించగా డెబ్బై లక్షల వరకు అభివృద్ధి జరిగిందని,ఇంకా తొంభై లక్షల రూపాయల అభివృద్ధి మిగిలిఉందని, ఆ తర్వాత ఎలెక్షన్ కోడ్ వచ్చిందని,కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే మేము తీసుకొచ్చిన జీవోనే మళ్ళీ కొత్త జీవోగా తీసుకొచ్చారని, ఇంతకుముందు మిగిలిఉన్న తొంభై లక్షల రూపాయల పనులను క్యాన్సల్ చేశారా? లేదా అదే జీవోగా తీసుకొచ్చారా? మీరు కోటి రూపాయలతో ఏం అభివృద్ధి పనులు చేస్తారో జీవోలో తెలుపలేదని,అదే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వాయాంలో వాన కొండయ్య గుట్టపై మైనింగ్ పనులను అడ్డుకున్నందుకు బిఆర్ఎస్ నాయకులపై కేసులు కూడా అయ్యాయని,మరి మీరు మైనింగ్ పనులను క్యాన్సల్ చేశారో లేదో తెలపాలన్నారు.

ఐదు రోజుల్లో రైతులకు నీళ్లు తీసుకొస్తామని తెలిపి ఇంత వరకు నీళ్లు తీసుకురాలేక పోయారని, రైతుల బాధ చూడలేకనే రైతులకు నీళ్లు అందియ్యాలని పాదయాత్ర చేశామని,మీరు రైతులకు నీళ్లు అందిస్తే పాదయాత్ర మేము చేసేవాళ్ళం కాదని,మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రజల్లోనే ఉండాలని, ఆర్నెల్లు ఇక్కడ ఆర్నెల్లు అమెరికాలో ఉండడం కాదని,ప్రజల్లోనే ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు.

చూచిరాతలు రాసేది మీరేనని వాన కొండయ్య గుట్ట అభివృద్ధికి తీసుకొచ్చిన జీవోను చూస్తే తెలుస్తుందని,మీరు చేసేది ప్రజాపాలన కాదని,దోచుకునే పాలనని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం,ప్రధాన కార్యదర్శి చింత రవి,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, యూత్ నియోజక వర్గ అధ్యక్షుడు గడ్డం రాజు,మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్,జిల్లా యువజన నాయకుడు వంగ అర్జున్,మండల నాయకులు జోగు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యవర్గం నియామకం





**కూకట్ పల్లి, విశాలభారతి:** సెంట్రల్ జాయింట్ సెక్రటరీ మిస్టర్ అతుల్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వాహకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. మహామన మదన్మోహన్ మాల్వి 1928లో భారత దేశంలోని పేద వెనుకబడిన పిల్లలకు స్కౌటింగ్ అర్హత కల్పించాలని సంకల్పంతో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ప్రారంభించారు. అప్పట్లో అది ఒక సాధారణ సంఘంగా కొనసాగుతున్నా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ అధికారిక గుర్తింపు పొందిన సంఘంగా అభివృద్ధి చెందింది. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ సంస్థలు మిస్టర్ బద్రీనాథ్ రీజనల్ ఆర్గనైజింగ్ కమిషనర్ అనే కీలక పదవికి నియమితులయ్యారు. ఈ నియామకంతో ఆయనకు తూర్పు తీర రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో స్కౌటింగ్ కార్యకలాపాల సమన్వయ బాధ్యతలు అప్పగించబడ్డాయి. తన దీర్ఘ అనుభవం మరియు పరిపక్వతతో మిస్టర్ బద్రీనాథ్ స్కౌటింగ్ ఉద్యమానికి కొత్త ఊపును తీసుకు వస్తారని సంస్థ నమ్మకం వ్యక్తం చేసింది. ఈ ప్రాంతాలలో యువత సామాజిక సేవ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొనేలా ఆయన ప్రణాళికలు రూపొందించనున్నారని తెలియజేశారు. ఆయన నాయకత్వంలో హిందుస్థాన్ స్కౌటింగ్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజంపై సానుకూల ప్రభావం చూపుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం యొక్క పరిపాలన వ్యవహారాల్లో డాక్టర్ ప్రవీణ్ ను స్టేట్ చీఫ్ కమిషనర్ గా డాక్టర్ సురేష్ ను స్టేట్ సెక్రటరీగా అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఇద్దరూ తమ అనుభవంతో సంస్థకు మరింత బలాన్ని చేకూర్చుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కేంద్రస్థాయిని ప్రతినిధించే బాధ్యతలతో మిస్టర్ మహేందర్ నాయక్ ని నోడల్ అధికారిగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన తన గత అనుభవం సంకల్పం సమర్థతను పరిగణలోకి తీసుకొని ఈ పదవికి ఎంపిక చేశారు.



## కాంగ్రెస్ నాయకులకు 20 శాతం సీట్లను సీట్లు కేటాయించాలి

**జక్కిడి శివ చరణ్ రెడ్డి**

**ఎల్బీనగర్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు 20 శాతం సీట్లను కేటాయించాలని రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసిన అర్హత గల యువజన కాంగ్రెస్ నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చి సీట్ల కేటాయింపులో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఉప్పల శ్రీనివాస్

**ఎల్బీనగర్, విశాలభారతి:** మినిస్టర్ క్వార్టర్స్ లో రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉప్పల శ్రీనివాస్ గుప్తని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయలని ఆయన సూచించారు.



## ఘనంగా గ్రీష్మ జన్మదిన వేడుకలు

**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామం ఈ మంగళవారం నాడు ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. గ్రామంలో ప్రముఖ కుటుంబ సభ్యులు లూనావత్ లింగు వినోద దంపతుల ఏకైక పుత్రిక లూనావత్ గ్రీష్మ 9వ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. చిన్నారుల కిలకిలలతో, పెద్దల ఆశీర్వాదాలతో, గ్రామమంతా ఒక్కటై ఆవిడ జన్మదిన వేడుకను ఘనతతో నిర్వహించడం విశేషం. ఈ వేడుకకు ప్రత్యేక అతిథిగా హాజరైన బంచరాయితండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ మాట్లాడుతూ %-% "ఇలాంటి వేడుకలు గ్రామీణ సమాజంలో సానుకూల భావోద్వేగాలకు, ఐక్యతకు నిదర్శనం. గ్రీష్మ తెలివితేటలు, మృదుస్వభావం అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఆమె భవిష్యత్తు విద్యలో, సేవారంగంలో ప్రకాశించాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు. ఉదయం నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. చిన్నారులకు చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించగా, మహిళలు కోలాటాలు ఆడి వేడుకలో భాగమయ్యారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రీష్మ తల్లి లింగమ్మ మాట్లాడుతూ %-% "మా బిడ్డకు ఇంత ఆశీర్వాదాలు లభిస్తుండటం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ ప్రజలందరికీ మా కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న చిన్నారులకు పాఠశాల టీచర్లు కథలు చెప్పారు. గ్రీష్మ తన బాల స్నేహితులతో కలిసి సంగీత నృత్య ప్రదర్శన ఇచ్చి అందరి మన్ననలు పొందింది. ఆమెకు బంధువులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పుస్తకాలు, విద్యాసామగ్రి బహుమతులుగా అందజేశారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.